ప్రజాశక్తి
మంగళవారం 2 సెప్టెంబర్ 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

కేన్సర్ రహిత రాష్ట్రమే లక్ష్యం

◆ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

◆ కెజిహెచ్‌లో రూ.42 కోట్లతో అధునాతన వైద్య పరికరాలు ప్రారంభం

అధునాతన యంత్రాలను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్‌ను కేన్సర్ రహిత రాష్ట్రంగా మార్చటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దానిలో భాగంగానే విశాఖలోని కెజిహెచ్‌తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రుల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని, నిధులు కేటాయిస్తున్నామని, వైద్యులను, సిబ్బందిని నియమిస్తున్నామని పేర్కొన్నారు. కెజిహెచ్ కేన్సర్ చికిత్సా కేంద్రంలో సుమారు రూ.42 కోట్లతో సమకూర్చిన అధునాతన వైద్య పరికరాలను, స్క్రీనింగ్ యంత్రాలను ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. వాటిలో లీనియర్ యాక్సిలరేటర్ (రూ.25 కోట్లు), సిటీ సిమ్యులేటర్ (రూ.9.5 కోట్లు), బ్రాకీథెరపీ (రూ.7.5 కోట్లు) ఉన్నాయి. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, డిఎంఇ డాక్టర్ రఘునందన్, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, అడ్మినిస్ట్రేటర్ బివి.రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి, సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ శ్రీహరి, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు డాక్టర్ ఎం.శ్రీనివాస్, డాక్టర్ శిల్ప, పాండురంగా కుమారి భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ పలు అంశాలపై మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకుగాను రూ.45 కోట్లతో లీనియర్ యాక్సిలరేటర్, హెచ్‌డిఆర్, బ్రాకీథెరపీ, సిటీ సిమ్యులేటర్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీంతో సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలలో సేవలు అందుతాయని చెప్పారు. ఇప్పటి వరకు ఇక్కడ సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల కేన్సర్ రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ఇక నుంచి కెజిహెచ్‌లో ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వస్తాయన్నారు. రాష్ట్రంలోని కర్నూలులో కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

కేన్సర్ వల్ల ముగ్గురు కుటుంబ సభ్యులను కోల్పోయా

కేన్సర్ మహమ్మారి వల్ల తమ కుటుంబంలో ముగ్గురు వ్యక్తులను కోల్పోయానని వైద్య కళాశాల సెంటినరీ భవనంలో వైద్య విద్యార్థులు, వైద్యులతో జరిగిన మీట్ - గ్రీట్ సమావేశంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ భావోద్వేగానికి గురయ్యారు. అమ్మ, సోదరుడు, అక్క వేరువేరు సమయాల్లో ప్రాణాలు విడిచారని వివరించారు. ఈ ఘటనలు తననెంతగానో కలచివేశాయని తెలిపారు. ఈ రంగంలో నిష్ణాతులను తయారు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తామని చెప్పారు.

సిఐటియు అఖిల భారత మహాసభల

ప్రచార గీతాల ఆవిష్కరణ

ప్రచార గీతాల ఆవిష్కరణలో బాబీవర్ధన్, నర్సింగరావు, రాంకీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు ఈ ఏడాది డిసెంబరు 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖలో జరుగుతున్న నేపథ్యంలో ఆ మహాసభల జయప్రదానికి ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ప్రచార గీతాలు రాశారు. వాటిని ప్రముఖ సినీ నేపథ్య గాయకులు రాంకీ వెలగాడ ఆలపించారు. వాటిని సోమవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఎయు జర్నలిజం డిపార్టుమెంట్ పూర్వ హెచ్ఒడి ఆచార్య బాబీవర్ధన్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, గాయకులు రాంకీ వెలగాడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబీవర్ధన్ మాట్లాడుతూ కార్మికవర్గానికి నాయకత్వం వహిస్తున్న సిఐటియు అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో జరగడం గర్వకారణమన్నారు. ఇప్పటికే సిఐటియు ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం, కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోందన్నారు. సమాజంలో ఏది తయారు కావాలన్నా కార్మికులు కీలకమని పేర్కొన్నారు. అటువంటి కార్మిక వర్గ హక్కులను పాలకులు కాలరాయడం తగదన్నారు. ఉక్కు విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ తీరు విడ్డూరంగా ఉందన్నారు. ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితీరుతుందని కేంద్రం రాతపూర్వకంగా చెబుతున్నా స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రైవేటీకరణ ఆగిపోయిందని మోసపుచ్చుతున్నారన్నారు. ప్లాంట్‌లో ఇఒఐల ప్రమాదాన్ని బాబీవర్ధన్ వివరించారు. ఇటువంటి తరుణంలో జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగడం వల్ల స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ సమస్య జాతీయస్థాయికి చేరుతుందన్నారు. మీడియా ఈ మహాసభల జయప్రదం కోసం సాయమందించాలని విజ్ఞప్తి చేశారు.

సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత మహాసభలు ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుగుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా 1500 మంది ప్రతినిధులు, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ప్రభుత్వ, ప్రైవేటు, సంఘటిత, అసంఘటిత మిగతా 2లో..

వసుధ ఫార్మా డైరెక్టర్ అనుమానాస్పద మృతి

▶ వార్త మెయిన్‌లో..

ఉక్కు ప్రైవేటీకరణపై సిపిఎం ప్రచారోద్యమం

▶ వార్త 2లో..

లూలూకు భూ కేటాయింపును రద్దు చేయాలి

▶ వార్త మెయిన్‌లో..

నియామక పత్రం అందుకుంటున్న రాంబాబు

ఎయు రిజిస్ట్రార్‌గా రాంబాబు

ప్రజాశక్తి - విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యులు, ఫ్యాకల్టీ అఫైర్స్ డీన్‌గా సేవలందిస్తున్న ఆచార్య కె.రాంబాబును నియమిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య జిపి.రాజశేఖర్ ప్రకటించారు. ఆచార్య ధనుంజయరావు రిలీవ్ కావడంతో ఆయన స్థానంలో ఆచార్య రాంబాబును నియమించినట్లు చెప్పారు. అనంతరం ఆచార్య రాంబాబుకు రిజిస్ట్రార్‌గా నియమిస్తూ ఉత్తర్వులను అందజేశారు. మంగళవారం రాంబాబు బాధ్యతలను స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతను అప్పగించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన్ని పలువురు అభినందించారు.

నేడు విశాఖకు చంద్రబాబు

ఈస్ట్ కోస్ట్ మారిటైం లాజిస్టిక్స్ సమ్మిట్‌లో కంపెనీల సిఇఒలతో ముఖాముఖి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ, విశాఖ కలెక్టరేట్

విశాఖలో మంగళవారం జరిగే ఈస్ట్ కోస్ట్ మారిటైం లాజిస్టిక్స్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సదస్సులో కీలకమైన అంశాలపై చర్చించనున్నారు. 20 కంపెనీలకు చెందిన సిఇఒలతో సిఎం సమావేశం కానున్నారు. మారిటైం రంగంలోని ఆరు స్టార్టప్‌లతోనూ మాట్లాడనున్నారు.

షెడ్యూల్ ఇలా..

మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి చంద్రబాబు హెలికాప్టర్లో బయలుదేరి 1:45 గంటలకు బీచ్ రోడ్డులోని నేవల్ కోస్టల్ బ్యాటరీకి చేరుకుంటారు. 1:50 గంటలకు అక్కడ నుండి బయలుదేరి 1:55 గంటలకు నోవాటెల్ హోటల్‌కు వెళ్తారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు ఈస్ట్ కోస్ట్ మారిటైం అండ్ లాజిస్టిక్ సమ్మిట్‌లో పాల్గొంటారు. అనంతరం 4:20 గంటలకు నోవాటెల్ హోటల్ నుండి బయలుదేరి 4:25 గంటలకు నావల్ కోస్టల్ బ్యాటరీ వద్ద ఉన్న హెలీప్యాడ్‌కు చేరుకొని 4:30 గంటలకు విశాఖపట్నం నుంచి ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్తారు.

పకడ్బందీ ఏర్పాట్లు

సిఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సమన్వయ లోపం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ విభాగాల అధికారులను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్.భవానీ శంకర్, ఇతర అధికారులతో కలిసి ఆయన సోమవారం సాయంత్రం సన్నాహక సమావేశం నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ముందుగా చెక్ చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుధాసాగర్, కెజిహెచ్ సూపరింటెండెంట్ ఐ.వాణి, జివిఎంసి ఎడిసి రమణమూర్తి, ఇపిడిసిఎల్, అగ్నిమాపక శాఖ, ఆర్ అండ్ బి అధికారులు, ఐ అండ్ పిఆర్ డిడి కె.సదారావు, ఎన్ఐసి అధికారి పాషా, తహశీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

సిఐటియు అఖిల భారత మహాసభల ప్రచార గీతాల ఆవిష్కరణ

రంగాల ఫెడరేషన్ల నుంచి నాయకులు హాజరవుతారన్నారు. కార్మికరంగం ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్, ప్రజాస్వామ్యంపై దాడి, వివిధ సెక్టార్ల అంశాలపై భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడానికి ఈ మహాసభలు దోహదపడతాయన్నారు. ఈ మహాసభల జయప్రదానికి అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం మహాసభల కోసం రూపొందించిన గీతాన్ని రాంకీ వెలగాడ పాడి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాసభలను సోషల్ మీడియా ప్లాట్‌ఫారాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు, ఉపాధ్యక్షులు కెఎం.కుమార్‌మంగళం, బి.జగన్, పి.మణి పాల్గొన్నారు.

గిగ్ వర్కర్స్ సమస్యలపై వినతి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో ఏడు సంవత్సరాలుగా స్విగ్గీ, జొమాటో ప్లాట్‌ఫారాలపై పనిచేస్తున్న సుమారు 40 వేల మంది గిగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు బి.జగన్ కోరారు. ఈ మేరకు ఆయన యూనియన్ ప్రతినిధులతో సోమవారం కలెక్టరేట్‌కు వచ్చి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జెసి మయూర్ అశోక్‌కు వినతి పత్రం సమర్పించారు. గిగ్ వర్కర్లకు ఎటువంటి ఉద్యోగ భద్రత, స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత లేవన్నారు. ఉన్నత విద్యను పూర్తి చేసినప్పటికీ ఉపాధి అవకాశాలు లేకపోవటంతో గిగ్ వర్క్ వైపు మొగ్గు చూపాల్సి వచ్చిందని తెలిపారు. వారికి ఏమైనా సమస్య వస్తే పరిష్కరించే నాథుడే లేరని పేర్కొన్నారు. మూడు నెలలుగా స్విగ్గీ యాజమాన్యాన్ని కలవడానికి ప్రయత్నం చేసినా, కలవడానికి వారు ఇష్టపడలేదన్నారు. చివరికి వారి ఆఫీసుకు తమ యూనియన్ లెటర్ అంటించి వచ్చామన్నారు. లేబర్ కమిషనర్ సరిగా స్పందించడం లేదని తెలిపారు. కలెక్టర్ సమక్షంలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి గిగ్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

క్షతగాత్రులకు జెడ్‌పి ఛైర్‌పర్సన్ పరామర్శ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పాడేరు మండలం చింతలవీధి సమీపంలో ఆదివారం వినాయక విగ్రహ నిమజ్జన ఊరేగింపులో స్కార్పియో దూసుకొచ్చి ఢీకొట్టిన ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర సోమవారం పరామర్శించారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వంతల దాలిమా, కొర్ర విశ్వలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వీరితో పాటు దోడుపుట్టు సర్పంచ్ తండ్రి హార్ట్ స్ట్రోక్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్న చందోరిని పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

డిఎస్‌సి నియామకాలు ఇలాగేనా ?

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : డిఎస్‌సి నియామకంలో రిజర్వేషన్ విధానం గాడి తప్పిందని విదసం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు ఆరోపించారు. డిఎస్‌సిలో అర్హత కలిగిన ఎస్సి, ఎస్టి, బిసి అభ్యర్థులకు కాల్‌లెటర్లు రాకపోవడంతో మార్కుల జాబితాతో కూడిన వినతిపత్రాలు పట్టుకుని విదసం నేతృత్వంలో పలువురు బాధితులు సోమవారం కలెక్టరేట్‌ను ఆశ్రయించారు. కార్యక్రమంలో జాజి ఓంకార్, రవి, డిఎస్‌సి బాధితులు లోవరాజు, అనిల్‌కుమార్, శేఖర్‌బాబు, గంగయ్యనాయుడు,శీలా బియాంగో తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాన్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయస్థానాల్లో ఈ నెల 13న జాతీయలోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్‌బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాలు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు మినహా), పారిశ్రామిక వివాదాలు,రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పరిష్కరించుకోవాలని సూచించారు.

పిజిఆర్‌ఎస్‌కు 328 అర్జీలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్)కు 328 అర్జీలు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ కె.మయూర్‌అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి 98, జివిఎంసికి సంబంధించి 81, పోలీస్ విభాగానికి సంబంధించి 23, ఇతర విభాగాలకు చెందిన 126 అర్జీలు వచ్చాయి. జెసి మయూర్‌అశోక్‌తో పాటు, డిఆర్‌ఓ బిహెచ్ భవానిశంకర్ తదితరులు అర్జీలను స్వీకరించారు.

జివిఎంసికి 106 వినతులు

ఎంవిపి.కాలనీ: 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జివిఎంసిలో అన్ని విభాగాలకు కలిపి 106 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరంలో జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కార్యక్రమాన్ని నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి 106 అర్జీలు వచ్చాయని తెలిపారు. వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీదారుల నుంచి పాత సమస్యలు మరలా పునరావృతం కారాదన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణపై సిపిఎం ప్రచారోద్యమం

11న పాత గాజువాకలో బహిరంగ సభ

మాట్లాడుతున్న జగ్గనాయుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఉక్కును ఇఒఐ పేరుతో 46 ముక్కలుగా చేసి, ప్రైవేటీకరించే కుట్రలను కేంద్ర మోడీ ప్రభుత్వం నిలిపివేయాలని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆ కుట్రలను చిత్తశుద్ధితో నిలువరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 1 నుండి 11 వరకు విశాఖ జిల్లా వ్యాప్త క్యాంపెయిన్, 11న పాత గాజువాకలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గనాయుడు వెల్లడించారు. సోమవారం జగదాంబ దరి పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పద్మ, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుబ్బారావులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను స్ట్రాటజిక్ సేల్ పేరు మీద అమ్మాలన్న కుట్రలను ఆపలేదన్నారు. ఇఒఐ పేరిట ఉక్కులోని కీలక విభాగాలను ప్రభుత్వాల అనుకూల సంస్థలకు కట్టబెట్టేందుకు, తద్వారా అదానీ, మిట్టల్ వంటి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కుట్రలు సాగుతున్నాయన్నారు. ఇటీవల విశాఖలో పర్యటించిన సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రి నారా లోకేష్ ఇఒఐల రద్దుకు ప్రకటన చేస్తారని విశాఖ ప్రజలు, ఉక్కు కార్మికులు ఆశించినా వారు ఆ విధమైన ప్రకటన చేయలేదు సరికదా గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ద్వారా అసత్య ప్రకటనలు చేయిస్తున్నారని విమర్శించారు. పల్లా చేస్తున్న అసత్య ప్రకటనలను జగ్గనాయుడు వివరించారు. ప్లాంట్ ఖర్చులో ఆఫీసర్లు, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల జీతాలకు అయ్యే ఖర్చు కేవలం 8 శాతం మాత్రమేనని తెలిపారు. ముడి సరుకుకు 58 శాతం ఖర్చు అవుతోందన్నారు. విశాఖ ఉక్కుకు సొంత గనులు లేకపోవడం వల్లనే ముడి సరుకుకు ఇంత ఖర్చవుతోందన్నారు. కార్మికులను తొలగిస్తే ఉత్పత్తి ఎవరు చేస్తారని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పట్ల స్థానిక ఎమ్మెల్యే, ఎంపీకి చిత్తశుద్ధి లేదన్నారు. పల్లాకు నిర్వాసితులు, పాత కాంట్రాక్టు కార్మికుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తొలగించిన ఐదు వేల మందిని వెంటనే విధుల్లోకి తీసుకునే చర్యలు చేపట్టాలన్నారు. మోడీ, కూటమి ప్రభుత్వాల ద్రోహాన్ని, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుంచి విశాఖ ఉక్కు రక్షణకు ప్రజా పోరాటాన్ని ఉధృతం చేసేందుకు కార్యాచరణ చేపట్టామన్నారు. ఈ నెల 1 నుంచి 11 వరకు పాదయాత్రలు, కరపత్రాల పంపిణీ, గ్రూప్ మీటింగులు, గేటు మీటింగుల రూపాలలో క్యాంపెయిన్ చేపడతామని తెలిపారు. 11న పాత గాజువాకలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. వీటిని జయప్రదం చేయాలని కోరారు.

సత్యనారాయణరాజు బాధ్యతల స్వీకరణ

మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సత్యనారాయణరాజు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: జివిఎంసి ప్రధాన ఇంజినీర్‌గా పివివి.సత్యనారాయణరాజు సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఇంజినీరింగ్ విభాగంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ప్రధాన ఇంజినీరుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ జివిఎంసిలో పోస్టింగ్ కల్పించిందని, దీనినిబాధ్యతగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఈ క్రమంలో ఆయన విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా మేయర్ ఛాంబర్‌లో కలిశారు. మేయర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జివిఎంసిలో పర్యవేక్షక ఇంజినీరుగా విధులు నిర్వహిస్తూ అదే జీవీఎంసీలో ప్రధాన ఇంజినీరుగా ఉద్యోగోన్నతి పొందడం అభినందనీయమన్నారు. అభివృద్ధి పనులు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్‌ను కూడా సత్యనారాయణరాజు కలిశారు.

ఐటి అసోసియేషన్ ఆఫ్ ఏపి కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ: ఐటి అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 2025–27 వార్షిక సమావేశం ప్రస్తుత అధ్యక్షురాలు లక్ష్మీ ముక్కవల్లి ఆధ్వర్యంలో సోమవారం విశాఖలో జరిగింది. వచ్చే రెండేళ్లకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇంద్రజిత్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటి సంబంధిత కంపెనీలను ఆహ్వానిస్తూ అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు. సమావేశంలో ప్రముఖ ఐటి కంపెనీ ప్రతినిధులు శ్రీధర్ కొసరాజు, నారాయణ, రవి నూనె, దాసరి కిషోర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులు వీరే

ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఏపి నూతన అధ్యక్షునిగా ఇంద్రజిత్ అన్నే, కార్యవర్గ అధ్యక్షునిగా దాసరి కిషోర్, కార్యదర్శిగా శ్రీధర్ సరగడం, ట్రెజరర్‌గా అనుపమ ఎన్నికయ్యారు.

విశాఖ పోర్టును సందర్శించిన నేపాల్ బృందం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: కోల్‌కతాలో నేపాల్ కాన్సుల్ జనరల్ ఝుక్కా ప్రసాద్ ఆచార్య, ఉపకాన్సుల్ జనరల్ జనక్ రాజ్‌భట్ట సోమవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించారు. ఈ సందర్భంగా పోర్ట్ డిప్యూటీ ఛైర్‌పర్సన్ దుర్గేష్‌కుమార్‌దూబే నేపాల్ బృందానికి ఆత్మీయ స్వాగతం పలికి, పోర్ట్ కార్యకలాపాలు, వివిధ వ్యూహాత్మక ప్రణాళికలను వివరించారు. పోర్ట్‌లోని మౌలిక వసతులు, కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం, ఆధునీకరణ, యాంత్రీకరణచర్యలను వివరించారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No 215/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సబ్బవరం బ్రాంచ్ ... వాది
అండ్:
వారధి రాజు ... ప్రతివాది.

దావా సమను

టు,
ప్రతివాది : వారధి రాజు. తండ్రి రాజుబాబు హిందూ, వయసు 41 సంవత్సరములు, డోర్ నెంబర్ 21-42-11, మొరియర్ చర్చి, వడ్లపూడి, విశాఖపట్నం.

పై నెంబర్ దావాలో పై కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున, పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం**11-9-2025వ** తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు **ఉదయం 10.30 నిమిషములకు,** మీరు స్వయంగా గాని లేక మీ తరఫున లాయరు గారు గాని, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబర్ దావా తీర్మానించ బడును.

CH.S.S.రామచంద్రరావు
వాది తరపు అడ్వకేట్, అనకాపల్లి.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No 223/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సబ్బవరం బ్రాంచ్ ... వాది
అండ్:
వజ్రపు నాగేశ్వరరావు ... ప్రతివాది.

దావా సమను

టు,
ప్రతివాది : వజ్రపు నాగేశ్వరరావు, తండ్రి సుందరరావు, హిందూ, వయసు 49 సంవత్సరములు, డో.నెం.36-28-31, రామారావుహాస్పిటల్ దగ్గర, కంచరపాలెం, విశాఖపట్నం.

పై నెంబర్ దావాలో పై కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున, పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం**11-9-2025వ** తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు **ఉదయం 10.30 నిమిషములకు,** మీరు స్వయంగా గాని లేక మీ తరఫున లాయరుగారు గాని, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబర్ దావా తీర్మానించబడును.

CH.S.S.రామచంద్రరావు
వాది తరపు అడ్వకేట్, అనకాపల్లి.

మహారాజశ్రీ నర్సీపట్నం సివిల్ జడ్జి (జూనియర్ విభాగం) వారి కోర్టులో
E.P.NO: 40/2020 O.S.NO:89/2016.
మధ్యన:
పాడిశెట్టి భవానీ శంకర్ మరియు ఒకరు ...Dhr.
మరియు:
1.ఈరెల్లి రమణ మరియు కొందరు ...Jdr
టు.
(R.4): పెదపూడి నరేష్ S/o కళ్యాణ్, 24 సంవత్సరాలు, గుండుపాల గ్రామం, గొలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా.
(R.6) అరుగొల్లు మహాలక్ష్మి S/o మరిడయ్య 28 సంవత్సరాలు, గుండుపాల గ్రామం, గొలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా.

జనరలు నోటీసు

యింధలి Dhr పై డిక్రీ అమలు బి షెడ్యూల్ ఆస్తి నందు గల అనదికార నిర్మాణాలను తొలగించి పిటిషనర్‌కు బి షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేయమని కోరుచూ దాఖలు చేసినందున, 4 మరియు 6 రెస్పాండెంట్లుకు ఎన్ని సార్లు నోటీసులు పంపినను తీసుకోనందున శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషను ద్వారా నోటీసు పంపమని ఆదేశించినందున ఈ పేపర్ ద్వారా మీకు నోటీసు పంపడమయినది సదరు విషయములో మీకు ఏట్టి ఆక్షేపణలు యున్నాన **తే.09-09-2025 ఉదయము 10-30 గంటలకు** పై కోర్టు వారి యెదుట స్వయముగా కాని అడ్వకేటు ద్వారా కాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపర్చవలెను లేనిచో సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురు అని ఈ నోటీసు మూలంగా తెలియపర్చడమైనది.

గొలుసు శంకర రావు
నర్సీపట్నం. **Dhr తరుపున న్యాయవాది**
తేది. 1-9-2025 **సెల్: 9440403999.**

NOTICE UNDER ORDER 21 RULE 64 OF CPC
IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM
E.P. 122 /2023 IN A.A. No. 672/2021
Between:
M/S Shriram Transport Finance Company Limited,
Rep by its Recovery Executive & G.P.A. Holder, Bonu Venkata Ravisankar.
... Decree Holder
And:
Tillangi Prakasa Rao & another
... Judgment Debtors
NOTICE TO 1st JDR
To,
1) Tillangi Prakasa Rao, S/o Mukhalingam, Hindu, Aged 45 years, Sarubujjili Vill & Md, Presently residing at D.No. 56-2-89, Pharmacity Colony, E- Marripalem Vill & Post, Gajuwaka Mandal, Vishakapatnam Dist
Where you have failed to satisfy an Award passed against you in A.A No. 672/2021, in favour of the DHR and the DHR filed the above Execution Petition for Execution of the award praying the Honourable court to order for attachment of the EP schedule property as per the provisions under Order 21 rule 54 there by sale of the property under under the provisions of CPC to satisfy the EP amount of Rs.16,53,329/-
Whereas it is ordered by the Honourable Court that notice under Order 21 rule 64 of CPC by way of this Publication Notice since you are avoiding to take notice through court and Registered Post. Therefore, it is ordered that you should attend to the Honourable I Additional District Judge **on 09-09-2025 at 10.30A.M** before the court in person or through your Advocate failing which the matter would be decided in your absence by setting you exparte.

S. SAIKISHORE
Advocate for DHr
Srikakulam- 532001, Cell: 9493659846

మహిళా ఎస్ఇజెడ్‌కు భూమి గుర్తించండి : గంటా

ప్రజాశక్తి-మధురవాడ : మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్ఇజెడ్) కోసం భీమిలి నియోజకవర్గంలో 50 ఎకరాల భూమిని గుర్తించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎంవిపి.కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎపిఐఐసి అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ, ప్రత్యేక ఎస్ఇజెడ్ కావాలని మహిళా పారిశ్రామికవేత్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని తెలిపారు. 2014-19 మధ్య తాను మంత్రిగా ఉన్నప్పుడు 100 ఎకరాలు గుర్తించామని, ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ విషయాన్ని పూర్తిగా విస్మరించిందని చెప్పారు. ఓజోన్ వ్యాలీ, బావికొండ ప్రాంతాల్లో 25 ఎకరాల నుంచి 50 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని ఎపిఐఐసి అధికారులు గంటాకు తెలియజేశారు. కణమాంలో ఎస్ఇజెడ్‌కు అవసరమైన భూమి అందుబాటులో ఉందన్నారు. కొత్తగా ఏర్పాటు కాబోతున్న ఐటి కంపెనీలకు ఇచ్చిన భూముల సమాచారాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. భీమిలి నియోజకవర్గంలో ఎపిఐఐసి సేకరించిన, సేకరిస్తున్న భూముల గురించి తెలిపారు. ప్రభుత్వ విధానాల మేరకు ఐటి, ఇతర పరిశ్రమల అవసరాలకు భూములను సేకరించి సిద్ధంగా ఉంచాలని గంటా శ్రీనివాసరావు సూచించారు. జోనల్ మేనేజర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కోన తాతారావును సత్కరిస్తున్న పిఎసిఎస్ అధ్యక్షులు

కోన తాతారావుకు సన్మానం

ప్రజాశక్తి-ఆనందపురం: విశాఖపట్నం జిల్లా సహకార కేంద్రీయ బ్యాంక్ (డిసిసిబి) ఛైర్మన్ కోన తాతారావును ఆనందపురం, వేములవలస పిఎసిఎస్ అధ్యక్షులు పొంద్రంగి అప్పలరాజు, రౌతు నాగరాజు, సిఇఒలు ఎస్.నారాయణరావు, దశావతారం, తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి.నాయుడు సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సహకార రంగం అభివృద్ధికి కోన తాతారావు సేవలు విశేషమని అభిప్రాయపడ్డారు. గ్రామీణ స్థాయిలో రైతులకు ఆర్థిక సాయం అందించడంలో డిసిసిబి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

ముళ్ల పొదలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధి నేరెళ్లవలస రాజీవ్‌గృహకల్ప సముదాయంలో పలు గృహాల మధ్య ఏపుగా పెరిగిన ముళ్ల పొదలు తొలగించాలని కోరుతూ జోనల్ కమిషనర్ బమ్మి అయ్యప్పనాయుడుకు సిఐటియు ఆధ్వర్యంలో స్థానికులు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు, స్థానికులు అన్నాబత్తుల నరసింగరావు, బాలాజీ, శ్రీనివాస్ ఉన్నారు.

5 అర్జీలు

ఒకటో జోన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 5 అర్జీలు అందినట్లు జోనల్ కమిషనర్ బమ్మి అయ్యప్పనాయుడు తెలిపారు. పట్టణ ప్రణాళికా విభాగం-1, ఇంజినీరింగ్ విభాగానికి 4 అర్జీలు అందినట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - ప్రవేశ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలైడ్ ఎండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్ విజయవాడ వారి ఆదేశాల ప్రకారం

Rc.No.04/APSAHPC/Admissions/AY 2025-26, Dated: 18-08-2025

ప్రకారం 2025-26 విద్యా సం॥నకు ఈ క్రింది పారా మెడికల్ కోర్సులు యందు అడ్మిషన్లు జరుగుచున్నవి. సంస్థ పేర్లు

వ.నెం	శిక్షణా సంస్థ పేరు	ప్రదేశం
1.	మదర్ తెరిస్సా MPHA(M) ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్	చోడవరం, విశాఖపట్నం జిల్లా సెల్:8019512349
2.	శాంతి స్కూల్ ఆఫ్ ల్యాబ్ టెక్నిషియన్ ట్రైనింగ్ (DMLT) కోర్స్	నర్సీపట్నం, విశాఖపట్నం జిల్లా. సెల్: 9963093920
3.	S.V.M.P.H.W (M) ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్	అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా.
4.	విశాఖ స్టీల్ జనరల్ హాస్పటల్	విశాఖపట్నం. సెల్:
5.	శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పటల్	వేపగుంట, విశాఖపట్నం జిల్లా సెల్: 9121005933
6.	శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్	అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా. సెల్:
7.	విజయ మెడికల్ సెంటర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్	విశాఖపట్నం. సెల్: 9866657102
8.	సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్	గొల్లపనిపాలెం, సుజాతనగర్, విశాఖపట్నం జిల్లా సెల్: 9492451733
9.	బొల్లినేని మేడ్స్ స్కిల్స్ పారామెడికల్ ఇన్స్టిట్యూషన్	విశాఖపట్నం. సెల్: 7995013421
10.	DDR పారామెడికల్ కాలేజ్	విశాఖపట్నం. సెల్:8919624744
11.	క్రైస్ట్ పారామెడికల్ ఇన్స్టిట్యూట్	శారదాకాలనీ, అనకాపల్లి. సెల్: 9182283016
12.	శాంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ ఇన్స్టిట్యూషన్	బిసైడ్ లిటిల్ ఫ్లవర్ స్కూల్, పెందుర్తి విశాఖపట్నం. సెల్:7730091876

COURSE NAME : DMLT, DOA, DOM, DRGA, DECG, DANS, DMPHA(M), DMST, Dialysis, Cardiology, Cathlab, DREST,

వయస్సు: 16 సం॥ దాటి ఉండవలెను, (అర్హత గల అభ్యర్థులు మాత్రమే) అప్లికేషన్ కావలసిన వారు పై ఇన్స్టిట్యూట్స్ నందు లేదా websites: www.appmb.co.in / apsahpc.co.in నందు గాని డవున్ లోడ్ చేసుకొని పూర్తి చేసి అర్హత గల స్టూడెంట్స్ జిరాక్స్ కాపీలు జతచేసి, విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి పేరున రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100/- లు (వంద రూపాయలు మాత్రమే) ఏదైనా జాతీయ బ్యాంకు నందు డి.డి తీసి అప్లికేషన్ కు జతచేసి విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం వారికి తే. 08-09-2025దీ సాయంత్రం 5.00 గం॥ లోపల సమర్పించవలెను

విజయ్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి -తగరపువలస : టిడిపి సీనియర్ నాయకులు చిక్కాల విజయ్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం విశాఖ నగరంలోని అతని నివాసంలో పలువురు పార్టీ నాయకులు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. విజయ్‌బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కౌన్సిలర్ కొప్పల రమేష్, నాయకులు కొప్పల కృష్ణ, దండి వెంకటేష్, చెట్టి అశోక్‌చక్రవర్తి తదితరులు ఉన్నారు.

విజయ్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అశోక్ చక్రవర్తి

కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఛైర్మన్‌గా రామకృష్ణ

ప్రజాశక్తి -తగరపువలస : కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ఛైర్మన్‌గా ఆనందపురం గ్రామానికి చెందిన సవరవిల్లి రామకృష్ణను నియమించినట్లు పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ఛైర్మన్ కె.ప్రభాకరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనను ఈ పదవిలో నియమించినందుకు ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్‌ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిలారెడ్డి, జిల్లా అధ్యక్షులు వర్మ, ప్రధాన కార్యదర్శి గాదం మహేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

12వ వార్డు టిడిపి కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఆరిలోవ : తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా 12వ వార్డు నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో వార్డు అధ్యక్షునిగా గాడి సత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గొత్తల గోపాల్, సూరల బ్రహ్మం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు, పార్లమెంటు పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలారావు తదితరులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని నూతన కమిటీ పేర్కొంది.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

లారీలను ఢీకొట్టిన మూడు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు బైకిస్టులు దుర్మరణం పాలైన ఘటనలు కశింకోట, పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాల్లో చోటుచేసుకున్నాయి. వివరాలివి.

పాయకరావుపేట : పట్టణ వైజంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానిక సిఐ అప్పన్న తెలిపిన వివరాలివి. పాయకరావుపేట పట్టణంలోని పండరీపురం వీధికి చెందిన బండారు దుర్గ గోవింద్ (39) తాపీ పని ముగించుకుని బైక్‌పై వస్తుండగా, వై.జంక్షన్ వద్ద ముందుగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుకన బైక్‌పై వస్తున్న గోవింద్ లారీని గుద్దుకోవడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అందిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పురుషోత్తం కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని నక్కపల్లి ఆసుపత్రికి పోస్టుమార్టానికి తరలించారు.

కశింకోట : మండలంలో బయ్యవరం గ్రామ హెరిటేజ్ జంక్షన్ వద్ద సోమవారం రోడ్డు ప్రమాదంలో బైకిస్ట్ మృతి చెందాడు. గొలుగొండ మండలం రావణాపల్లి గ్రామానికి చెందిన చలపాక రామకృష్ణ గాజువాకకు ఎపి 31 డివి 2779 నెంబరుగల బైక్‌పై వెళుతుండగా, బయ్యవరం హెరిటేజ్ జంక్షన్ వద్ద టిఎన్ 52 కె 6708 లారీ ఢీకొంది. దీంతో సంఘటనాస్థలిలోనే రామకృష్ణ మృత్యువాత పడ్డాడు. మృతదేహాన్ని ఎన్‌టిఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టానికి తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

ఎస్ రాయవరం : ఆగి ఉన్న లారీని వెనుక నుంచి పల్సర్ బైక్‌తో ఢీకొట్టిన ఘటనలో యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం వేకువజామున చోటుచేసుకుంది. ఎస్ఐ విభీషణరావు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం వేకువ జామున సుమారు రెండున్నర గంటల ప్రాంతంలో కోనవానిపాలెం జంక్షన్ వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి పల్సర్ బైక్ ఢీకొట్టడంతో కాసా దుర్గాప్రసాద్ (28) కు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు. బైకు వెనుక కూర్చున్న వలవశెట్టి శ్రీలక్ష్మికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రురాలు శ్రీలక్ష్మిని చికిత్సకు నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు

I.A.No.170/2025, I.A.No.171/2025, I.A.No.172/2025, I.A.No.173/2025, I.A.No.174/2025, I.A.No.175/2025, I.A.No.253/2023, I.A.No.254/2023, I.A.No.159/2023, I.A.No.160/2023, O.S.No. 203/2013

Between

సుధా పద్మావతి ...పిటీషనర్/ప్లైయిన్‌టిఫ్

మరియు

కాళ్ళ శ్రీనివాసరావు, వగైరాలు ...రెస్పాండెంట్సు/డిఫెండెంట్లు

R10 : కనకల రాధా, W/o. రామచంద్రరావు, డోర్.నెం. 53-3-4/2B, రాజరాజేశ్వరి టెంపుల్ దగ్గర, మద్దిలపాలెం, ఆర్.టి.సి. డిపో వెనుక ప్రక్కన, విశాఖపట్నం – 530013.

R12 : మని శారదా, W/o. సత్యనారాయణ ప్రసాద్, డోర్.నెం. 53-16-29, మద్దిలపాలెం, అచ్చిబుచ్చి వీధి, విశాఖపట్నం-16.

R27 : కాళ్ళ రాణి, W/o. లేటు కాళ్ళ నాని, డోర్.నెం. 53-25-6/4, గణేష్ టెంపుల్ దగ్గర, సీతమ్మధార, పి&టి కోలని, చైతన్య నగర్, విశాఖపట్నం.

R28 : కనకల రాధా, W/o. రామచంద్రరావు, డోర్.నెం. 53-25-6/4, గణేష్ టెంపుల్ దగ్గర, సీతమ్మధార, పి&టి కోలని, చైతన్య నగర్, విశాఖపట్నం.

పై దావాలో I.A.No. 170/2025 లో, సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ పిటీషన్ లోను, I.A.No. 171/2025 లో, 6వ ప్రతివాది మొకర విశాలాక్షి చనిపోయిన దరిమిలా ఎబేట్‌మెంట్ చేయమని పిటీషనులోను, మరియు I.A.No. 172/2025 లో, వారసులుగా చేర్చమని పిటీషన్ లోనూ మీరు R10 మరియు R12 రెస్పాండెంట్లు అయ్యివున్నారు.

I.A.No. 173/2025 లో, సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ పిటీషన్ లోను, I.A.No. 174/2025 లో, 8వ ప్రతివాది చెల్లారి చిట్టిబాబు చనిపోయిన దరిమిలా ఎబేట్‌మెంట్ చేయమని పిటీషన్‌లోను మరియు I.A.No. 175/2025 లో వారసులుగా చేర్చమనే పిటీషన్‌లోను మీరు R10, R12, R27 మరియు R28 రెస్పాండెంట్లు అయ్యివున్నారు. మరియు I.A.No. 253/2023 లో పెడ్యూల్ ఆస్తిని సవరణ చేయమనే పిటీషన్‌కు అనుబంధమైన పిటీషన్ లోను, I.A.No. 254/2023 లో సెక్షన్ 94 సి.పి.సి.పిటీషన్ లోనూ మరియు I.A.No. 159/2023 లో రీఓపెన్ చేయమనే పిటీషన్ లోనూ, I.A.No. 160/2023 లో సవరణ చేయమనే పిటీషన్ లోనూ మీరు 10వ రెస్పాండెంట్ అయ్యివున్నారు. మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు నోటీసులు తీసుకొనడానికి నిరాకరిస్తున్నారు. పై పిటీషన్లు అన్నియు కూడా ది.12-09-2025 సం॥ తేదీన వాయిదా అయ్యివున్నవి. కావున పైన తెలిపిన కోర్టులో పై తేదీన మీరు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పైన తెలిపిన పిటీషన్లు అన్నియు కూడా మీ వరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్

#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.

Ph: 0884-2367503, Cell: 9848314081

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, BHEEMUNIPATNAM

E.P.No. 55/2023 in O.S.No.205 /2022

Between:

Koyya Bangaru Chitti Reddy ... DHR / Plaintiff

And:

1. Bontha Karthik
2. Vadapilli Shilpa

... JDR / Defendants

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషనులో డిక్రీ బాకీ+వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటార్ల యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని తే:19-09-2025దీన వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తే:19-09-2025దీ ఉదయం గం.10-30 ని॥ల నుండి సా॥ 5.00 గంటల** మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల వారు పై తేదీన, పైన తెలిపిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరై వేలం పాటలకు లోబడి పాడుకొన వచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE PROPERTY

Visakhapatnam District, Bheemuni patnam Mandal, Tatituru Village, D.No. 5-896, Assessment No. 896, Sy.No. 130/2 Nature of Property : Tiled House, Extent: 55.55 Sq.Yds is bounded as follows : East : Joint Rastha, South : Joint Rastha, West: RCC Slabbed House of Akiri Appala Konda, North : Rastha

DHR Value : Rs. 8,00,000/-

Amin Value : Rs. 9,50,000/-

JDR Value : Not Furnished

(By Order of the Hon'ble Court)

N.JANARDHANA RAO

Advocate, Bheemunipatnam

Visakhapatnam District.

Cell : 8332889953

మహారాజశ్రీ గౌరవనీయులైన అదనపు ఫ్యామిలీ కోర్టు విశాఖపట్నం

ఎఫ్.సి.ఒ.పి.నెం. 61/2024

బిట్వీన్:

శ్రీమతి గట్టు సుధారాణి . . . వాది

మరియు:

గట్టు సామ్యూల్ . . . ప్రతివాది

నోటీసు

టు:

గట్టు సామ్యూల్, తండ్రి లేటు డానియెల్ డోర్ నెం.4-59-261/1, క్రిస్టియన్ వీధి. జ్యూట్‌మిల్ దరి, చిట్టివలస, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం -531162.

పై నెంబరు గల ఎఫ్‌సిఒపి నెం. 61/2024 విడాకుల కొరకు దాఖలు చేసుకున్న దావాలో మీ హాజరు నిమిత్తము ఎన్నిపర్యాయములు మహారాజ శ్రీకోర్టువారు సమన్లు జారీ చేసియున్నప్పటికీ ఉద్దేశ్య పూర్వకముగా మీరు కోర్టు వాయిదాలకు హాజరుకాలేనందున మహారాజశ్రీ కోర్టువారు అనుమతి మేరకు ఈనోటీసును పత్రికా రూపేణా మీకు తెలియజేయునది ఏమనగా **తేది 03-09-2025 నాడు ఉదయం 10.30ని॥లకు** సదరు పైన ఉదహరించిన కోర్టులో కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కావలెను, లేనియెడల మీ పరోక్షమున కోర్టు ఇచ్చిన తీర్పునకు బాధ్యులు అగుదురు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

సరగడ సురేష్‌రెడ్డి

వై.జ్యోతి విజయ

(న్యాయవాదులు), విశాఖపట్నం

విశాఖపట్నం

తే:01-09-2025

సెల్: 98660 21720

నదిలో మునిగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : వరాహనది దాటుతూ ఒక వ్యక్తి మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ విభీషణరావు తెలిపారు. సోమవారం విలేకరులకు తెలిపిన వివరాలివి. ఆదివారం ఉదయం లింగరాజుపాలెం గ్రామానికి చెందిన కోడిబోయిన సత్తిబాబు(46) వ్యవసాయ పనుల నిమిత్తం వరాహనది దాటి వామ్మువరం గ్రామానికి వెళ్లాడు. సోమవారం ఉదయం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో తనిఖీ చేయగా పది గంటలకు మృతదేహం లభ్యమైంది. ఆదివారం సాయంత్రం ఇంటికి తిరిగొచ్చే సమయంలో నదిదాటుతూ కొట్టుకుపోయి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టానికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విభీషణరావు తెలిపారు.

బాలోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తదితరులు

బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించే పెందుర్తి బాలోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను కాలేజీ ఆవరణలో ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆహ్వానసంఘం గౌరవాధ్యక్షులు పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ, పెందుర్తి బాలోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇప్పటికే 120 స్కూళ్లకు పోటీలకు సంబంధించిన బుక్‌లెట్‌లను అందించామని, స్కూల్ యాజమాన్యాల నుండి మంచి స్పందన వస్తోందని తెలిపారు. పెందుర్తి బాలోత్సవం కార్యదర్శి ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ, పెందుర్తి బాలోత్సవంలో 45 ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విజేతలకు జ్ఞాపికలు, పాల్గొనేవారందరికీ సర్టిఫికెట్లు అందిస్తామని తెలిపారు. ఖర్చుతో కూడిన ఈ బాలోత్సవానికి అందరూ అన్ని రకాలా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచాలని యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ సంస్థ కమ్యూనిటీ ట్రైనర్ ఐ.కృష్ణకుమారి పిలుపునిచ్చారు. రైల్వే న్యూ కాలనీలోని కమలా నెహ్రూ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం పర్యావరణ పరిరక్షణపై ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. మనదేశంలో అమలవుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు డి.శాంతికుమారి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి పర్యావరణ హితంగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కోరమండల్ ఫెర్టిలైజర్స్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవోల నేతృత్వంలో విద్యార్థినులకు గుడ్డ సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.భారతి, డి.సత్య తదితరులు పాల్గొన్నారు.

వేలంపాటలో లడ్డూను దక్కించుకున్న సతీష్‌కుమార్

దుర్గాగణపతి లడ్డూ రూ.1,11,006

ప్రజాశక్తి- సీతమ్మధార : శ్రీ దుర్గా గణపతి నవరాత్రి మహోత్సవాల్లో ఏర్పాటుచేసిన 99 కిలోల లడ్డూకు సోమవారం వేలంపాట నిర్వహించారు. స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ ఆర్య రూ.1,11,006కు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సారిపల్లి గోవిందు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా డ్రైవర్స్ డే

ప్రజాశక్తి -ములగాడ : రాష్ట్ర డ్రైవర్స్ మహాసభ, ఆంధ్ర మోటార్స్ ట్యాంక్ లారీ డ్రైవర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మల్కాపురంలో భారతదేశ డ్రైవర్స్ డేను ఘనంగా నిర్వహించారు. పశ్చిమ ఎమ్మెల్యే పిజివిఆర్.నాయుడు (గణబాబు) ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైవర్ వృత్తి దినదిన గండంతో సమానం అన్నారు. డ్రైవర్ల కష్టాలు, వాటిని ఎలా ఎదుర్కోవాలి, ఎంత క్రమశిక్షణగా ఉండాలి.. తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి రాజశేఖర్, దాట్ల కుమార్‌రాజు, బోగవల్లి నాగభూషణం, కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, జి.ఉమామహేశ్వరరావు, ఆర్‌విఆర్‌ఎం.రాజు, కె.ఈశ్వరరావు, సాగి జయవర్మ డ్రైవర్లు పాల్గొన్నారు, అనంతరం రక్తదాన శిబిరం, కంటి పరీక్షలు ఏర్పాటుచేశారు.

డిగ్రీ కళాశాలకు 15 సిటింగ్ డెస్కుల వితరణ

ప్రజాశక్తి -తగరపువలస : ఆనందపురం మండలం, వేములవలసకు చెందిన డాక్టర్ ఎం.రామ్‌జోగినాయుడు తన సొంత నిధులతో సమకూర్చిన 15 సిటింగ్ డెస్కులను సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీవాణికి అందజేశారు. పోటీపరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రతి శనివారం కళాశాలకు వచ్చి మోటివేట్ చేయాలని ప్రిన్సిపల్ కోరగా రామ్‌జోగినాయుడు అంగీకరించారు.

ఎఎన్ఎమ్‌లకు ప్రమోషన్లు కల్పించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎఎన్ఎంలకు ప్రమోషన్లు వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ డిఎంఅండ్‌హెచ్‌ఒ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ యునైటెడ్ విలేజ్ వార్డు హెల్త్ సెక్రటరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆళ్ల దేవకి మాట్లాడుతూ, ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎఎన్ఎంలకు మూడేళ్లుగా ప్రమోషన్లు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రమోషన్లు కల్పించాల్సిన బాధ్యత జిల్లా డిఎంహెచ్‌ఒపై ఉందన్నారు. ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు, డిఎంహెచ్‌ఒకు వినతి పత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేదన్నారు. గ్రేడ్ -3 ఎఎన్ఎంలను బదిలీల కౌన్సెలింగ్‌లో ఇచ్చిన ప్లేస్‌లోనే కొనసాగించాలని కోరారు. సచివాలయంలో పనిచేస్తున్న గ్రేడ్- 3 ఎఎన్ఎంలను వైద్య ఆరోగ్యశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో జిఎన్ఎమ్ శిక్షణ పొందిన ఎంపిహెచ్‌ఎ అందరికీ స్టాఫ్ నర్సింగ్ ప్రమోషన్ కల్పించాలని, ఆరోగ్య కార్యదర్శులకు జీవో 115 ప్రకారం స్టాఫ్ నర్సింగ్ ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం డిఎంహెచ్‌ఒతో చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.సుభాషిణి, యూనియన్ గౌరవాధ్యక్షులు పి.మణి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో నినదిస్తున్న ఎఎన్ఎమ్‌లు

సమస్యలపై 3న కల్లుగీత కార్మికుల నిరసన

మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక నాయకులు

ప్రజాశక్తి- మాధవధార : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3వ తేదీన విశాఖపట్నం మురళీనగర్ ఏరియా ఎక్స్ఛేంజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలపనున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర దేవుడు తెలిపారు. సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో 75 వేల అక్రమ బెల్ట్ షాపులను విచ్చలవిడిగా పెట్టించి గీత వృత్తిని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పాలకులు విస్మరించారన్నారు. ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యాన వృత్తిరక్షణ ఉపాధి కోసం 58 రోజులు పోరుబాట కార్యక్రమం చేపట్టామని, గీత కార్మికులందరూ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వృత్తి చేసే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, విడిపోయిన జిల్లాల పేరుతో కొత్త కార్డులు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు. నేరా కేప్‌లు అన్ని జిల్లాల్లో ఏర్పాటుచేయాలని, బెల్ట్ షాపులు తొలగించేందుకు విఆర్‌ఎ, సచివాలయ పోలీసులతో గ్రామ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రం మాదిరి మన రాష్ట్రంలో కూడా గీత కార్మికునికి రక్షణ కల్పించాలని కోరారు. కల్లుకు మార్కెట్ సదుపాయం కల్పించాలని, వృత్తిలో మరణించిన వారికి రూ.10 లక్షలు, శాశ్వత వికలాంగులైతే రూ.5 లక్షలు, పాక్షిక వికలాంగత్వం కలిగితే రూ.3 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, బెల్ట్ షాపుల వల్ల వృత్తిని కోల్పోయిన గీత కార్మికులకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జుత్తికి సంతోష్, సహాయ కార్యదర్శి కట్టి ఈశ్వరరావు, రాయి స్వామి నాయుడు, ఉపాధ్యక్షులు వట్నాలు కృష్ణ, గండిబోయిన రాము, అధ్యక్షులు బత్తిని నాగేశ్వరరావు, సంపంగి పాలయ్య, కాశీ తదితరులు పాల్గొన్నారు.

ఆటలపై ఆసక్తి పెంచాలి

ప్రజాశక్తి -గాజువాక : విద్యార్థులకు ఆటలపై ఆసక్తి పెంచాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యాన అక్టోబర్ 4, 5 తేదీల్లో ఎయిమ్స్ అకాడమీ ఆధ్వర్యాన నిర్వహించనున్న స్పోర్ట్స్ మీట్‌కు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం గాజువాకలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ఎయిమ్స్ పాఠశాలల డైరెక్టర్లను అభినందించారు. స్కూల్ డైరెక్టర్ వరకూరం మాట్లాడుతూ, 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు క్రికెట్, ఖోఖో, చదరంగం, క్యారమ్స్, అథ్లెటిక్స్ తదితర క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్లు ఎ.వాసుదేవరావు, కెవి.సత్యనారాయణ, ఎస్.లక్ష్మణరావు, ఎం.త్రినాధరావు, వైవి.ప్రసాదరావు, డి.లక్ష్మణరావు, కె.వెంకట్రావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఫెర్టిలిటీ కేంద్రాలకు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖపట్నం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నడుస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాలు ఎఆర్‌టి సరోగసీ యాక్ట్ 2021 ప్రకారం తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లాలో అనుమతి పొందిన ఎఆర్‌టి లెవెల్-1లో 10, ఎఆర్‌టి లెవెల్-2లో 23 కేంద్రాలు, ఎఆర్‌టి బ్యాంకులు 11 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. గుర్తింపు పొందిన ఎఆర్‌టి, సరోగసీ కేంద్రాలు విలువలు పాటించి పారదర్శకంగా తమ విధి నిర్వహణ చేయాలని డిఎం అండ్ హెచ్‌ఒ కోరారు. రిజిస్ట్రేషన్ లేని ఫెర్టిలిటీ కేంద్రాలపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సింహాచలం హుండీ లెక్కింపులో చేతివాటం

ప్రజాశక్తి-సింహాచలం : సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపులో ఉద్యోగుల చేతివాటం బహిర్గతమైంది. ఆలయ శాశ్వత ఉద్యోగి కాండ్రేగుల రమణ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి పంచదార్ల సురేష్ హుండీ నుంచి రూ.50,500 (105 ఐదు వందల నోట్లు) ఎత్తుకుపోయినట్టు బయటపడింది. లెక్కింపు జరుగుతున్న సమయంలో నగదును హ్యాండ్ బ్యాగ్‌లో వేసుకుంటుండగా సీసీ కెమెరాల ద్వారా ఇఒ గమనించి పట్టుకున్నారు. వెంటనే ఆలయ అధికారులు గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఇఒ శాశ్వత ఉద్యోగి రమణను సస్పెండ్ చేశామని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సురేష్‌ను విధుల నుంచి తప్పించామని తెలిపారు. ఆలయ నిధులను అపహరించడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేషన్ డిపో మార్పు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డులో ఉన్న 548 నెంబరు రేషన్ డిపోను 10వ వార్డు రవీంద్రనగర్‌కు మార్చారు. 10వ వార్డులో డిపోను వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె ఎస్‌విజి నగర్, రామాలయం వీధిలో కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి మద్దిల రాజేష్, జనసేన అధ్యక్షులు బండి రాజా రమేష్, 11వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి రాగతి అచ్యుతరావు, అధ్యక్షులు ముగడ రాజారావు, సెక్రటరీ ఆబోతుల అప్పలనాయుడు, మూది అప్పారావు, తులసి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపీ

మహిళలను సత్కరిస్తున్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : కూటమి ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ చెప్పారు. జివిఎంసి 90వ వార్డు పరిధి ఎన్‌ఎడి కొత్త రోడ్డు వద్ద ప్రభుత్వ విప్ గణబాబు ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం, సూపర్ సిక్స్‌లో భాగంగా అనేక పథకాలలో మహిళలకు పెద్దపీట వేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా పారదర్శకతతో పాలనందిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అనేక నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. అనంతరం వివిధ రంగాల్లో రాణించిన, ప్రతిభ కనబరిచిన మహిళలను సత్కరించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.2,77,000 చెక్కులను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్త్రీ శక్తి పథకం తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రంగనాయకులు, బొమ్మిడి రమణ, దాడి వెంకటరమేష్, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్, అంగ ప్రశాంతి, నాదెళ్ల జ్యోతి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం ఎంజి. హెచ్.స్కూల్ పూర్వవిద్యార్థుల సంక్షేమ సంఘం ఆత్మీయ కలయిక సమావేశం సోమవారం జరిగింది.వచ్చే డిసెంబర్‌లో నిర్వహించే సంఘ ఆత్మీయ వన సమారాధన, ఇతర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘ అధ్యక్షులు బల్లానాగభూషణం మాట్లాడుతూ గవరపాలెం ఎమ్.జి. హెచ్.స్కూల్ పూర్వవిద్యార్థుల సంక్షేమ సంఘంలో స్కూల్ స్థాపించిన 1953 నుంచి నేటివరకు పూర్వ విద్యార్థులంతా సభ్యత్వం పొంది చేరవచ్చన్నారు. .సంఘ పూర్వ విద్యార్థి, సభ్యులు భీశెట్టి రామకృష్ణ రూ.5000 విరాళం ప్రకటించారు.కార్యక్రమంలో సంఘ కార్యదర్శి దాడి శివరామకృష్ణ, గౌరవాధ్యక్షులు బొడ్డేడ అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కెఎన్‌వి.సత్యనారాయణ (పైసా మాష్టారు), కమిటీ చైర్మన్ పిల్లా శివ అప్పారావు, కోశాధికారి పట్నాల కృష్ణమోహన్, కొణతాల అప్పలరాజు పాల్గొన్నారు.

దీక్షితుల అగ్రహారంలో విలీనం చేయండి

ప్రజాశక్తి- కె.కోటపాడు : పింద్రంగి గ్రామ పంచాయతీ శివారు దీక్షితులపాలెం గ్రామాన్ని దీక్షితుల అగ్రహారం పంచాయతీలో విలీనం చేయాలని కోరుతూ సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ విజయకృష్ణన్‌కు వినతిపత్రం అందచేశామని పింద్రంగి ఎంపిటిసి లెక్కల గోపి తెలిపారు. పింద్రంగి గ్రామ సర్పంచ్ జాగరపు వెంకటరామలక్ష్మీ, దీక్షితుల అగ్రహారం సర్పంచ్ వేచలపు గున్నమ్మ ఆధ్వర్యంలో రెండు గ్రామాల ఉప సర్పంచ్‌లు వేచలపు వరహాలమ్మ, కొయినాన అమ్మతల్లి నాయుడు, తదితరులు కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. రెండు గ్రామాలకు చెందిన రెడ్డి లక్ష్మి, వేచలపు పైడంనాయుడు పాల్గొన్నారు.

పంటల నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : రైతులందరూ ఖరీఫ్ సీజన్‌లో పంటల వివరాలను ఇక్రాప్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి బి. భాస్కరరావు తెలిపారు. సోమవారం మండలంలోని కండిపూడిలో ఇ క్రాఫ్ నమోదును పరిశీలించారు. రైతులంతా పంటల వివరాలను వ్యవసాయశాఖ వద్ద నమోదు చేసుకోవా లన్నారు. సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ : పిజిఆర్ఎస్‌లో 260 వినతులు

వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్ఒ వై.సత్యన్నారాయణరావులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. అనంతరం పరిష్కారం కాని అర్జీలపై సమీక్ష నిర్వహించాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా నివారించాలని సూచించారు. మండల అధికారి నేరుగా క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కార స్థితిని 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచించారు.

సోమవారం పిజిఆర్ఎస్‌లో 260 అర్జీలు రాగా 155 రెవెన్యూ, 25 సర్వే సెటిల్మెంట్స్, 18 పంచాయతీరాజ్, 10 విద్యుత్ శాఖ, ఏడు పోలీసు శాఖ, ఆరు రిజిస్ట్రేషన్ శాఖ, ఐదు నీటి సరఫరా విభాగానికి సంబంధించి అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో కెఆర్ఆర్‌సి, భూపరిపాలన, ఎపిఐఐసి ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామ మణి,ఎస్. డి. అనిత, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, డిఇఒ గిడ్డి అప్పారావు నాయుడు, హౌసింగ్, డ్వామా పీడీలు శ్రీనివాస్, పూర్ణిమదేవి, శచి దేవి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుధీర్ పాల్గొన్నారు.

రైవాడ జలాశయం నీటి విడుదల

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయం నుంచి సోమవారం సాయంత్రం నీటిని విడుదల చేశారు. జలాశయం గరిష్ట నీటిమట్టం 114 మీటర్లు కాగా, ప్రస్తుతం 113.55 మీటర్ల వరకు నీరు చేరింది. పైప్రాంతాల నుంచి నిరంతరంగా 900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో, అధికారులు ఒక గేటును ఎత్తి 500 క్యూసెక్కుల వరదనీటిని శారదా నదిలోకి వదిలారు. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలాశయ డిఇఇ సత్యం నాయుడు సూచించారు. వరద పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి-దేవరాపల్లి: దేవరాపల్లి చెక్‌పోస్ట్ వద్ద సోమవారం ఎస్ఐ వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని ఆపి రికార్డులను పరిశీలించారు. అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. భద్రతా దష్ట్యా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు వెల్లడించారు.

తెలుగు యువత మండల అధ్యక్షునిగా రమేష్

ప్రజాశక్తి -వడ్డాది : బుచ్చయ్యపేట, మండల తెలుగు యువత అధ్యక్షుడిగా వడ్డాదికి చెందిన సింగంపల్లి రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు ప్రకటించారు. ప్రస్తుతం మండల యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రమేష్ పనిచేస్తున్నారు. గతంలో వడ్డాది టౌన్ టిడిపి ఉపాధ్యక్షుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, తనకిచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, యువతను పార్టీకి ఆకర్షితులయ్యేలా చేసి, టిడిపి బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే రాజు, మండల టిడిపి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. రమేష్‌ను విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ,మాజీ జెడ్‌టిసి జి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ తమరాన దాసు, ముచ్చకర్ల తాతయ్యలు, దొండా గిరిబాబు సత్కరించి అభినందించారు.

పిఎసిఎస్ చైర్మన్‌గా జగ్గప్పారావు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : తిమ్మరాజుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్‌పర్సన్‌గా గ్రామానికి చెందిన శరగడం జగ్గప్పారావును ప్రభుత్వం నియమించింది. డైరెక్టర్లుగా హరిపాలేనికి చెందిన కాండ్రేగుల వెంకటరమణ, తిమ్మరాజుపేటకు చెందిన భీశెట్టి గంగాధర్‌లను నియమించారు.

ఎట్టకేలకు యూరియా పంపిణీ

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : మండలంలోని కొరుప్రోలు పిఎసిఎస్‌లో మూడు నెలలుగా నిల్వ ఉన్న యూరియాను సోమవారం ఎట్టకేలకు రైతులకు పంపిణీ చేశారు. పిఏసిఎస్ అధ్యక్షుడు గుర్రం రామకృష్ణ, డైరెక్టర్లు కోన అప్పలరాజు, దుబాసి జోగిరాజు నేతృత్వంలో యూరియాను అందించారు. ఖరీఫ్ ప్రారంభంలోనే యూరియా వచ్చినప్పటికీ, చనిపోయిన కార్యదర్శి పేరున సర్వర్‌లో నమోదు కావడంతో ఆన్‌లైన్‌లో పంపిణీకి వీలు లేకుండా పోయింది. మూడు నెలలుగా యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, ఎట్టకేలకు సర్వర్‌లో పేరు మార్పిడితో యూరియా పంపిణీకి వీలైంది. పోలీసుల పహారాలో రైతులంతా క్యూలైన్‌లో నిలబడగా, ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా యూరియా పంపిణీ చేపట్టారు. టిడిపి మండలశాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గ్రామ నాయకులు పెద సత్తిబాబు, సుధాకర్, మాజీ ఎంపిపి వినోద్ రాజు, మాజీ అధ్యక్షులు వెంకటరాజు, గుర్రాజుపేట మాజీ సర్పంచ్ కురందాసు శ్రీనువాస్, బ్యాంకు సెక్రటరీ యరమాటి వరప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి- దేవరాపల్లి : జీవితంలో చివరి క్షణంలో కళ్లను దానం చేసి, ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని దేవరాపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వనజ అన్నారు. సోమవారం నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా పిహెచ్‌సి సిబ్బంది ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వనజ మాట్లాడుతూ, మరణానంతంర లోకాన్ని చూసే భాగ్యం నేత్రదానం ద్వారా కలుగుతుందని, ప్రతిఒక్కరూ అపోహలు వీడి నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆప్తమాలజిస్ట్ డాక్టర్ భవాని మాట్లాడుతూ, నేత్రదానంపై యువత ముందడుగు వేయాలన్నారు. నేత్రదానం చేస్తే పునర్జన్మలో సమస్యలు వస్తాయన్న భ్రమలు, అంధవిశ్వాసాలను విడనాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిహెచ్ఒ ఎం. ఆనంద్, హెచ్ఎస్ పుష్పరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

భవిత కేంద్రం బోర్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి - పరవాడ : మండల కేంద్రం పరవాడ భవిత ప్రత్యేక ప్రభుత్వ పాఠశాల వద్ద రహదారి బోర్డు, నేమ్‌బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఓనస్ ఫౌండేషన్ సభ్యులు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఇక్కడ ప్రధాన నేమ్‌బోర్డు, రోడ్డుపక్కన స్కూల్‌జోన్ సూచించే బోర్డు లేకపోవడం గమనించి, పాఠశాల గుర్తింపును అందరికీ చేరువచేయడం లక్ష్యంగా కొత్త బోర్డులు ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, మహిళా కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమా వీటిని ప్రారంభించారు. అనంతరం ఎంఇఒలు ఎం.దివాకర్‌రావు, జి.సాయి శైలజ మొక్కలు నాటారు. విద్యార్థులకు స్వీట్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఓనస్ ఫౌండేషన్‌కు భవిత ఉపాధ్యాయులు, వికలాంగ బాలలు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు టి.కుమారి, జి.శ్రీనివాస్, పాల సంఘం అధ్యక్షులు పైల సత్యనారాయణ పాల్గొన్నారు.

కలిగొట్ల ఉన్నత పాఠశాలకు ప్రత్యామ్నాయ రోడ్డు వేయండి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని కలిగొట్ల జిల్లా పరిషత్ పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు రాకపోకలు సాగించేందుకు వేరే మార్గం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం పిజిఆర్ఎస్‌లో ఎంపిడిఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కలిగొట్ల జెడ్‌పిహెచ్ఎస్‌కు వెళ్లాలంటే శ్మశానవాటిక మధ్యలోంచి వెళ్లాల్సిన దయనీయపరిస్థితులు ఉన్నాయని, దీని వల్ల విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్లేందుకు శ్మశానవాటిక మధ్యలోంచి కాకుండా వేరొక ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ కలుగజేసుకోవాలని వెంకన్న కోరారు.

కోతుల బెడద నివారించండి

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో కోతులు బెడద నివారణకు చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు కోరారు. సోమవారం పిజిఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కోతులు బెడదలతో రైతుల పంటలను నాశనం చేయడమే కాకుండా గ్రామంలోకి చొరబడి తిను బండారాలు ఎత్తుకుపోతున్నాయని, అడ్డొచ్చిన ప్రజలను కరిచి గాయపరుస్తున్నాయన్నారు. గ్రామస్తులు భయాందోళన చెందుతున్న నేపథ్యంలో కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.

ఘనంగా గండి బాబ్జి జన్మదిన వేడుకలు

ప్రజాశకి- సబ్బవరం : రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్, విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గండి బాబ్జి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు అధ్యక్షతన జరిగిన జన్మదిన వేడుకలకు గండి బాబ్జి తనయుడు టిడిపి యువనేత గండి వంశీదీప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గండి బాబ్జి జీవితం ఒక తెరచిన పుస్తకం లాంటిదన్నారు. ప్రజాసేవలో అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పోరాటానికి నిత్య కృషి చేస్తున్నారన్నారు. ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన నాయకుడు గండి బాబ్జి అన్నారు. అంతకుముందు పలువురు నేతలు గండి బాబ్జి సవలను కొనియాడారు. మండల టిడిపి అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు మాట్లాడుతూ గండి బాబ్జి జన్మదిన వేడుకలు సబ్బవరం, పెందుర్తి, పరవాడ మండలాల్లో సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారన్నారు. పెందుర్తిలో టీడీపీ శ్రేణులు రక్తదాన శిబిరం నిర్వహించారని, మొగలిపురం గ్రామంలో అన్న సమారాధనను సబ్బవరం మేజర్ పంచాయతీలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించరన్నారు. వృద్ధులకు, అనాథ బాలలకు అనాథాశ్రమంలో అల్పాహారం, మధ్యాహ్నం భోజనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ పిబివిఎస్ఎన్ రాజు, పిఎసిఎస్ చైర్మన్ గండి దేముడు, టిడిపి నేతలు బర్నికాన సాయినాధరావు, దాసరి వెంకటరమణ, బొబ్బరి కన్నారావు, పల్లా తాతారావు, బొండా కళ్యాణ్ రాజు, బలిరెడ్డి అప్పారావు, పడాల వెంకటరమణ, దాడి కన్నంనాయుడు,బొండా రాజు వాకాడ కనకరాజు, పిల్లల అప్పలనాయుడు, రెడ్డి నారాయణరావు, కార్పొరేటర్లు

పుట్టిన రోజు వేడుకల్లో గండి వంశీదీప్, టిడిపి కూటమి నేతలు, కార్యకర్తలు

మొల్లి ముత్యాల నాయుడు, ముమ్మన దేముడు, వియ్యపు చిన్న, ఆవగడ్డ జ్యోతి అప్పల నాయుడు, పెద్దాడ రమణమ్మ పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, ఎపి ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలో గండి బాబ్జి తనయుడు గండి వంశీదీప్ కేక్ కట్ చేశారు. ముందుగా వంశీదీప్‌ను ఘనంగా స్వాగతించి, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పైలా జగన్నాధరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గొర్లి కనకారావు, కొత్తపల్లి అపర్ణ కూండ్రపు శ్రీ రామమూర్తి, తెలుగుదేశం నాయకులు కన్నూరు వెంకట రమణ, రాయవరపు దేముడు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు పైలా వరలక్ష్మి, నకిరేడ్డి చిన్నారావు, బంధం వెంకటరమణ, నారపిన్ని సంతోష్, మొల్లి బాలాజీ, ఇందల లక్ష్మి, గుద్దె శైలజ, గొర్లి సోమునాయుడు, బైలపూడి రాజు, ధనరాజ్, పైల ఈసు, కన్నూరు రమేష్, స్థానిక పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పింఛన్లతో సామాజిక భరోసా

పంపిణీలో పాల్గొన్న హోంమంత్రి అనిత, స్పీకర్ అయ్యన్న, ఎమ్మెల్యేలు, అధికారులు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : సామాజిక పింఛన్లతో పేదలకు సామాజిక భరోసా లభిస్తుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం ఉదయం ఆరుగంటలకే మండలంలోని పెనుగొల్లు గ్రామానికి చేరుకుని, సచివాలయ సిబ్బంది, కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు. ఈసందర్భంగా ప్రజలు యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా ఒకటవ తేదీన ఇంటికి వచ్చి పింఛన్లు ఇస్తున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లపై విపక్ష వైసిపి శ్రేణులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, అర్హులందరికీ పింఛన్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండలశాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ సర్పంచ్ గోరింట్ల ఆషా, తులసి, కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.

కోటవురట్ల : ప్రతినెలా ఒకటో తేదీనే ఇంటింటికీ వెళ్లి అందచేసేలా ఎన్టీఆర్ భరోసా పింఛను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు, మాకవరపాలెం మండలం గిడుతూరులో ఎన్టీఆర్ భరోసాపింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఆర్‌డిఒ వి వి రమణ, టిడిపి నేతలున్నారు.

అనకాపల్లి : పింఛన్ల పంపిణీ సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామంలో ఇంటింటికీ స్వయంగా వెళ్లి వికలాంగులకు, వృద్ధులు, వితంతువులు, ఇతర లబ్దిదారులకు కలెక్టర్ పింఛన్లు అందించారు. వికలాంగులు పెట్టి సంతోష్, దాసరి అప్పారావు, వృద్దాప్య పింఛనుదారుడైన కరణం అప్పలనాయుడుకు పింఛను సొమ్ము అందజేసి, వారి స్పందన తెలుసుకున్నారు. డిఆర్‌డిఎ పథక సంచాలకులు శచీదేవి, అధికారులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: మండలంలోని రామన్నపాలెంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఎన్టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఇరువాడ గ్రామంలో ఎపి రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పింఛన్లు అందజేశారు.

అనకాపల్లి: మండలంలోని తుమ్మపాల గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను సోమవారం టిడిపి మండల అధ్యక్షులు శ్రీ వెంకట సన్యాసినాయుడు(బాబి) అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బొడ్డపాటి అచ్చియ్య నాయుడు, ఇఒ ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు 80వ వార్డులో క్లస్టర్

పింఛను అందజేస్తున్న టిడిపి మండల అధ్యక్షుడు బాబి

పింఛను అందజేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ఇన్చార్జ్ బివిఎంకె జోగినాయుడు, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు.

సర్వర్, సిగ్నల్ సమస్యతో ఇక్కట్లు

ఎస్ రాయవరం : మండలంలోని వెలంపాలెం, సైతారుపేట వంటి పల్లపు గ్రామాలలో సిగ్నల్ సమస్యలతో పెన్షన్ల పంపిణీకి సచివాలయ సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. దీంతో వెలంపాలెం గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, ఇతర పింఛనుదారులను గ్రామం బయట ఆర్అండ్‌బి రోడ్డు వద్ద సిగ్నల్ ఉండే ప్రాంతంలోకి తీసుకువచ్చి పెన్షన్లు అందించాల్సి వచ్చిందని సచివాలయ సిబ్బంది తెలిపారు. సైతారుపేట గ్రామంలో సర్వర్ మొరాయించడంతో పింఛన్లు పంపిణీ చేయకుండానే సచివాలయ సిబ్బంది వెనుదిరిగారు. దీంతో పింఛనుదారుల్లో గందరగోళం నెలకొంది.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని తానాం గ్రామంలో సిఎం సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయం చెక్కులను లబ్ధిదారులకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోమవారం అందజేశారు. ఎన్‌టిఆర్ వైద్యసేవలో ఉచిత వైద్యానికి కవరేజీ పొందని ముగ్గురికి రూ. 1,02,303 చెక్కులను అందజేశారు కన్నూరు గ్రామానికి చెందిన మడక సింహాచలానికి రూ.31,500, కలపాక పంచాయతీకి చెందిన గొర్లి నటరాజ్‌కు రూ.43,584, పెదముసిడివాడకు చెందిన బలిరెడ్డి అరుణకు రూ. 27,219 సాయం అందించారు. తానాం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి, టిడిపి నేత కన్నూరు వెంకటరమణ, ఎఎంసి డైరెక్టర్ అపర్ణ, పంచకర్ల ప్రసాదరావు, పైలా జగన్నాధరావు, మాసరపు నాయుడు, బొడ్డపు శ్రీనివాస్ కాసులు, వియ్యపు చిన్న, కెఎస్ఆర్, బుగిడి రామగోవిందరావు, వర్రి పరదేశి నాయుడు, వెన్నెల నరసింహారావు, నాగిరెడ్డి చిన్నారావు, ఇంద్రల అశోక్, పవన్ కళ్యాణ్, మడక రమణ, బల్రెడ్డి సతీష్ పాల్గొన్నారు.

రామవరంలో ఇళ్ల స్థలాలపై వివాదం

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం రామవరం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ పథకంలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై వివాదం చెలరేగింది. ఈ మేరకు గ్రామ ప్రజలు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. 2006వ సంవత్సరంలో సర్వే నంబర్ 11లో పేదలకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించింది. ఆ సమయంలో సర్పంచ్‌గా ఉన్న అగరపు గంగారాజు కుమారుడు అగరపు దేముడు బాబు సుమారు 8 ఇళ్ల స్థలాలను అక్రమంగా ఆక్రమించుకున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఇప్పటి వరకు సరైన చర్యలు తీసుకోలేదని, పేదలకు కేటాయించిన స్థలాలను తిరిగి వారికే అందించాలని గ్రామానికి చెందిన అక్కిరెడ్డి పెంటయ్య తదితరులు డిమాండ్ చేస్తున్నారు. ఆక్రమణలపై అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి పేదలకు న్యాయం చేయాలని కోరారు.

వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం బాకురుపాలెంలో లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యాన సోమవారం పలు వ్యాధులపై అవగాహన కల్పించారు. హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి, సుఖ వ్యాధులు, 2017 యాక్ట్, 1097 హెల్ప్ లైన్ నెంబర్‌పై గ్రామస్తులకు లింక్ వర్కర్ ఎమ్.జ్యోతి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశావర్కర్ గౌరి, అంగన్‌వాడీ టీచర్ పి.శారద పాల్గొన్నారు.

కొత్త తరానికి అవకాశమిచ్చిన చంద్ర బాబు

ప్రజాశక్తి-మధురవాడ : ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు అయిన సందర్భంగా ఎంవిపి.కాలనీలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇంటి వద్ద సోమవారం కేక్ కట్ చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, కొత్త తరాన్ని రాజకీయాల్లోకి తీసుకొచ్చి నాయకులుగా తీర్చి దిద్దిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. విశాఖకు టిసిఎస్, అదానీ డేటా సెంటర్, కాగ్నిజెంట్, సత్వా, సిఫీ వంటి అంతర్జాతీయ కంపెనీలు రావడం వెనుక చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్నికుమారిలక్ష్మి, పివి.నరసింహం, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, టిడిపి నేతలు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

మత సామరస్యంతో మెలగాలి

ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబి జరుపుకోవాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రశాంతతకు, మతసామరస్యానికి మారుపేరైన అనకాపల్లి జిల్లాలో గణేష్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబి పండుగలు సోదరభావంతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన జిల్లాస్థాయి శాంతి కమిటీ సమావేశం కమిటీ ఛైర్మన్ జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, సహ ఛైర్మన్ జిల్లా ఎస్‌పి. తుహిన్ సిన్హా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గణేష్ నిమజ్జనం నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబరు 5న గణేష్ నిమజ్జనాలతో పాటు మిలాద్-ఉన్-నబి పండుగ కూడా ఉన్నందున సోదరభావంతో పండుగలు జరుపుకోవాలని, హిందూ సంస్థలు, ముస్లిం మత పెద్దలకు సూచించారు. మండల స్థాయిలో కూడా శాంతి కమిటీలు ఏర్పాటుచేసి వాటి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనాలు పూర్తిచేయాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో గజఈత గాళ్లను ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. నిమజ్జనానికి ముందస్తు అనుమతులు తీసుకొని, నిబంధనల మేరకుపర్యావరణ హితంగా చేపట్టాలన్నారు.

జిల్లా ఎస్‌పి. తుహిన్ సిన్హా మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబి పండుగలు

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, పక్కనే జిల్లా ఎస్పీ

ప్రశాంతంగా నిర్వహించుటకు జిల్లా, మండల స్థాయి కమిటీలు నియమించినట్లు తెలిపారు. పోలీసుల సూచనలను పాటిస్తూ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని హిందూ, ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన జిల్లా పరిషత్ సిఇఒ నారాయణమూర్తి, డిపిఒ సందీప్, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ, దేవాదాయశాఖ సహాయ కమిషనరు సుధారాణి, అదనపు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి జ్యోతి, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి వెంకటరమణ, నియోజవర్గ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ దాడి వాసు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విల్లూరు శ్రీనివాస రావు, అనకాపల్లి జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొంకుపల్లి సత్యనారాయణ, జిల్లా ఖాజీ షేక్ అబ్దుల్లా అనకాపల్లి జామియా మసీదు ప్రెసిడెంటు పి.ఎస్. హుస్సేన్, మసీదు సెక్రటరీ షేక్ జిలానీ పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో విఫలం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో రైతులకు యూరియా సరఫరాలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఐ నేత వైఎన్ భద్రం రైతు సంఘం ఉపాధ్యక్షుడు కోరిబిల్లి శంకర్రావు, నాయకులు మత్తుర్తి సూరిబాబు తీవ్రంగా మండిపడ్డారు. ఇంతవరకు వర్షాభావ పరిస్థితుల్లో నారుమళ్లబతికించు కోవడానికి అష్టకష్టాలు పడి రైతులు, ఇపుడు యూరియా కోసం పడగాపులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా తగినంత యూరియా సరఫరా లేకపోవడంతో ప్రయివేటు వ్యాపారుల వద్ద రూ.270గా బస్తాను అధిక ధరకు కొనాల్సి వస్తోందని, అవసరం లేకున్నా గుళికలను కొంటేనే తప్ప యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. దీనిపై విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు ముమ్మర దాడులు చేసి, ఎంఆర్‌పి ధరలకు ఎరువులు అమ్మేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

వెంకటేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని రేవిడి జిల్లా పరిషత్ హైస్కూల్లో బయాలజీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పల్లా వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు వి.శంకరరావు అధ్యక్షతన సోమవారం ఘనంగా సన్మానించారు. ఎంపిపి రాంబాబు, మాజీ ఎమ్మెల్సీ రఘువర్మ తదితరులు పాల్గొని వెంకటేశ్వరరావు సేవలను కొనియాడారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గిడుతూరు ఛానల్ కాలువకు గండి

- పరిశీలించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి - కోటవురట్ల : మండలంలో జల్లూరు సమీపంలో గిడుతూరు ఛానల్‌కు గండి పడింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సోమవారం గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. కాలువకు గండిపడడంతో మాకవరపాలెం మండలంలో పలు గ్రామాలకు సాగునీటి ఇబ్బంది తలెత్తుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఇంజనీరింగ్ అధికారులతో అంచనా ప్రతిపాదనలు రూపొందించి దాదాపు రూ.20 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడంతో తాత్కాలికంగా పంటలకు నీరు అందించే విధంగా త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని సూచించారు, ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, సీవీ రేవతమ్మ తహసిల్దార్ తిరుమల బాబు, ఇరిగేషన్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు నష్టాలు, అవస్థలు

దిబ్బిడిలో వర్షపు నీటిలో మునిగిన వరి పొలాలు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు మండలంలోని మంగళాపురం, విజయరామరాజుపేట, వడ్డాది, దిబ్బిడి బుచ్చయ్యపేట, చిన్నప్పన్నపాలెం, కందిపూడి రాజాం తదితర గ్రామాల్లో పంటపొలాలు నీట మునిగాయి. చెరువులోనికి భారీగా వర్షపు నీరు చేరింది. కొన్నాళ్లుగా మండలంలో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. వరినాట్లు వేసిన వెంటనే భారీ వర్షం కురవడం, పొలాల్లో భారీగా వర్షపు నీరు చేరడంతో వరి మొనలు తేలి, ముంపు బారిన పడి నష్టం వాటిల్లుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

వర్షంతో వారపు సంతలో అవస్థలు

కశింకోట : సోమవారం మధ్యాహ్నం భారీవర్షం కురవడంతో మండలంలో తాళ్లపాలెం వారపుసంతలో వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బంది పడ్డారు, ఉదయం కూరగాయలు, మేకలు, పొట్టేలు వ్యాపారం బాగా జరిగింది, మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంతో సంతస్థలం నీటితో నిండిపోయింది. మాంసం, ఎండుచేపల దుకాణాల చుట్టూ వర్షపు నీరు చేరడంతో అటుగా కొనుగోలుదారులు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో అమ్మకాలు ఆశించిన స్థాయిలో జరగలేదు. రోడ్లపై నీరు చేరడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు తప్పలేదు.

కూలిన ఆలయ ప్రహరీ

సబ్బవరం : ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని బంగారమ్మపాలెం పంచాయతీలోని పుణ్యక్షేత్రం లింగాల తిరుగుడు సోమలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రహరీ కూలిపోయిందని సర్పంచ్ దాడి లావణ్య కన్నంనాయుడు తెలిపారు. కూలిన సమయంలో ఎవరూ లేకపోవడంతో నష్టం తప్పిందన్నారు. అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

-వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-మాడుగుల:మాడుగుల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆసుపత్రి భవణంతో పాటు డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి సంబందించి శంకుస్థాపన కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతులు మీదుగా నిర్వహించారు. తొలిత మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాడుగులలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగాణంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బండారు. సత్యన్నారాయణమూర్తి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రసంగిస్తూ విద్యార్థులు అవస్థలు పడకుండా డిగ్రీ కళాశాల నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రతగా ఉండేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఆందించే పథకాలన్ని ప్రజలకు చేరువచేసేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, అదికారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు రెండు గంటలకు మంత్రి సత్య కుమార్ తో పాటు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరవుతారని అధికారులకు ముందస్తు సమాచారం అందించారు. రెండు గంటలకు రావాల్సిన వారు సాయంత్రం నాలుగున్నర గంటలకు రావడంతో అధికారులు విసుగు చెందారు. పోలీసుల సైతం ఎదురుచూస్తూ వర్షం చినుకుల్లోనే తడిసి ముద్దయ్యారు.

మాట్లాడుతున్న మంత్రి

బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా

ప్రజాశక్తి-గొలుగొండ: ఇటీవల ప్రకాశం జిల్లా కావలిలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు, అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామం, రావికమతం మండలం అర్జాపురం చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో విజయాలు సాధించారు. ఉమ్మడి విశాఖ జిల్లా బాలికలు ప్రథమ స్థానం, మహిళలు ప్రథమ స్థానం, సీనియర్స్ పురుషులు ద్వితీయ స్థానం, బాలురు తృతీయ స్థానం సాధించి ప్రతిభ చూపారు. కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ ఎస్సై వై.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకాకుళంకు చెందిన కొంత మంది బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు శిక్షణలో విజయాలు సాధించడం విశేషం. ఈ సందర్భంగా జాతీయ స్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైన పి.అఖిల్(9వ తరగతి)ను నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు అభినందించారు.

ప్రతిభను చాటిన క్రీడాకారులు

నృత్యం చేస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్:స్థానిక కృష్ణ బజార్ లో వినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల సందర్భంగా గజముఖ నృత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కతిక కార్యక్ర మాలకు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా అకాడమీ డాన్స్ మాస్టర్ ధనం తన శిష్యులతో కలిసి ప్రదర్శించిన భరతనాట్యం, క్లాసికల్ నృత్యాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. కొందరు చిన్నారులు రంగురంగుల వస్త్రధారణలో చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను కాసేపు విహంగ లోకంలోకి తీసుకెళ్లాయి. ముఖ్యంగా ధనం మాస్టర్ రూపొందించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. యూత్ కమిటీ మెంబర్ సూతపల్లి శ్రావణ్ వీరిని సత్కరించారు.

వినాయక ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి- రావికమతం:మండల కేంద్రంలో వరసిద్ధి వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద 25 రకాల వంటకాలతో కూడిన మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సుమారు నాలుగువేల మంది భక్తులు పాల్గొన్నారు.భక్తులకు ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెక్కపై పవన్ ప్రతిరూపం

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలో చినదొడ్డుగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దారి రవి చెక్కపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిరూపాన్ని ఆవిష్కరించాడు. సెప్టెంబర్ 2 న పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆయన ప్రతి రూపాన్ని చెక్కపై చిక్కినట్లు రవి తెలిపాడు. తన సూక్ష్మ కళతో పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాడు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి -మాడుగుల:విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారానికి కషి చేస్తానని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు.సోమవారం మండలంలో గాదిరాయి జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం కె. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాలలో పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ (టైలరింగ్ టీచర్) వర్క్ ఎడ్యుకేషన్ టీచర్ దొండపాటి నాగరాజేశ్వరి ఉద్యోగ విరమణలో పాల్గొని సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 26, వేల మంది సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్నారని వారికి ఈపీఎఫ్, ఈఎస్ఐ పనికి తగ్గ వేతనం లేదన్నారు.రిటైరైతే గ్రాట్యూటీ ఇచ్చిన దాఖలాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరూ కలిపి రిటైరైన నాగరాజేశ్వరికి రూ.35 వేల సొంత నిధులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టీ. రాజారాం, ఎంపీడీవో కొంకి అప్పారావు, ఎంఈవో బీ. దేవుడమ్మ, పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు నందారపు సన్యాసిరావు, పుప్పాల రమేష్, గ్రామ సర్పంచ్ పెంటకోట జగన్నాధరావు, పాఠశాల చైర్మన్ శనివాడ అప్పలనాయుడు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

రక్తదాన శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి-గొలుగొండ:నిండు ప్రాణాన్ని నిలబెట్టేది రక్తదానం ఒకటేనని జనసేన పార్టీ నర్సీపట్నం సీనియర్ నాయకులు అప్పన దొరబాబు అన్నారు. జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని గొలుగొండ మండలం ఏఎల్.పురం గ్రామంలో రక్తదానం శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ రక్తదానం శిబిరం పాతకృష్ణదేవి పేట ఉప సర్పంచ్, సీనియర్ నాయకుడు దుంపలపూడి సహదేవుడు, మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు లంక సత్యనారాయణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ, రక్తదాన శిబిరానికి వివిధ మండలాలు తరలివచ్చిన జనసైనికులు 90 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, మారిశెట్టి రాజా, మండల ప్రధాన కార్యదర్శి గళాసుల చిన్ని, గుణశేఖర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అనిశెట్టి గోపి, పాతాళ శివ మాజీ ఎంపీటీసీ వత్తల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దాతలు

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట: సీజనల్ వ్యాధులపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తురకలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డి సంధ్యారాణి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతపాక గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు డి సంధ్యారాణి, సునీల్ 119 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బాలింతలు, గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారికి వ్యాధి నిరోధక టీకాల వేయించాలనే కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సువర్ణ సంధ్య

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని గొడిచెర్ల పిహెచ్‌సి వైద్యాధికారి సువర్ణ సంధ్య సూచించారు. మండలంలో చినదొడ్డిగల్లు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్ఎం బాలాజీ ఆధ్వర్యంలో ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంధ్య మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా పరిశుభ్రత పాటించాలన్నారు. చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కుని ఆహారం తీసుకోవాలన్నారు. వేడి ఆహారం, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని సూచించారు.జాగ్రత్తలు పాటిస్తే రోగాలు దరి చేరవన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న రీజనల్ డిప్యూటీ డైరెక్టర్

ఆయుర్వేద ఆసుపత్రిలో తనిఖీలు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో వేంపాడు ఆయు ర్వేద ఆసుపత్రిని సోమవారం ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే.శ్రీనివాసులు అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వస్తున్న రోగులు, ఓపి సంఖ్యను డాక్టర్ కే.రఘు వివరించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఔషధ మొక్కల ప్లాంటేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రామకృష్ణ, యోగా టీచర్లు డీఎన్‌వీ సాయి, దవరసింగి రాంబాబు పాల్గొన్నారు.

3 నుండి విభిన్న ప్రతిభావంతులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రావికమతం: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీకి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మేడివాడ హైస్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడివాడ హైస్కూలు ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయుడు జగన్నాథం నాయుడు మాట్లాడుతూ, ఈనెల 3 తేదీ నుండి చోడవరం నియోజకవర్గంలో చోడవరం, బుచ్చయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 6 నుండి 18 సంవత్సరాలు గల ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థులకు వైద్యులచే వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన ఉపకరణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యే దివ్యాంగ విద్యార్థులు సదరం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్ ,ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ ,రెండు ఫొటోలు, యుఐడి లను శిబిరానికి తీసుకురావాలనీ కోరారు.

అవగామన కల్పిస్తున్న వైద్యులు

సత్తాచాటిన విద్యార్థినితో కోచ్

స్కేటింగ్ పోటీల్లో చైత్ర ప్రతిభ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: ఆస్ట్రేలియాలోని మౌంట్ వారెన్‌లో గత నెల ఆగస్టు 28వ తేదీన నుండి 31వ తేదీ వరకు జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో నర్సీపట్నంకు స్కేటింగ్ క్రీడాకారిణి పి.చైత్ర సత్తాచాటింది. ఈ పోటీల్లో భారత జట్టుకు పలు విభాగాలులో ప్రాతినిత్యం వహించి పెయిర్ స్కేటింగ్ విబాగం లో బంగారు పతకాలు సాధించింది. చైత్రదీపిక ను పలువురు అధికారులు, ప్రజా ప్రతినిదులు, క్రీడా అభిమానులు అభినందించారు.

స్టడీ మెటీరియల్ ఇస్తున్న నాయకులు

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నర్సీపట్నం మండల పరిషత్ హైస్కూల్ (తురకబడి)లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ, 2న మంగళవారం మరెన్ని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సెక్రటరీ అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ స్వప్న, నూకాంబిక దేవస్థానం డైరెక్టర్ నాగమణి, జనసేన నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలుపుతున్న గిరిజనులు

ఫలించిన సిపిఎం పోరాటం

-రేషన్ స్టాక్ పాయింట్ మంజూరు

-ధన్యవాదాలు తెలియజేసిన గిరిజనులు

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండలం అర్ల పంచాయతీ కొండశిఖర గ్రామాలైన పివిటిజి కొందు ఆదివాసీ గిరిజన గ్రామాలైన పెద్దగరువు, లోసింగి, పాతలోసింగి, పిత్రిగెడ్డ, నీలిబంద గ్రామాల గిరిజనులు రేషన్ బియ్యం తెచ్చుకోవాలంటే 10కిలో మీటర్ల దూరంలో గల రాజన్నపేటకు కాలినడకన వెళ్లేవారు. దీంతో గిరిజనులు ఎన్నో వ్యయ ప్రయాసాలకు గురయ్యేవారు. దీంతో సిపిఎం అనేక పోరాటాలు చేయడంతో ఎట్టకేలకు వైబి.పట్నానికి ప్రత్యేక రేషన్ డిపో ఏర్పాటు చేశారు. సిపిఎం పోరాట ఫలితంగానే వైబి.పట్నంలో రేషన్ డిపో ఏర్పాటు చేశారని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గోవిందరావు తెలిపారు.



ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-మాడుగుల:ఆటో కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని మండలంలో కె.జే.పురం చెరుకు కాటా వద్ద నిరసన చేపట్టారు. సి.ఐ.టి.యు మండల నాయకుడు ఇరట.నరసింహమూర్తి, కె.భవాని మాట్లాడుతూ,ఉచిత బస్సు ప్రయాణానికి ఆటో కార్మికులు వ్యతిరేకం కాదని, ఇదే సమయంలో ఉపాధి కోల్పోయిన వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి ఆదుకోవాలన్నారు. ఏటా వాహన మిత్ర క్రింద 25 వేలు ఆర్థిక సాయం అందించాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని, బ్యాంకుల ద్వారా 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. ఇంటర్, డిగ్రీ, తదితర ఉన్నత చదువులు చదివి సరియైన ఉద్యోగ అవకాశాలు లేక ఆటో, వ్యాన్, టాక్సీ తదితర మోటార్ వెహికల్స్‌ని అప్పులు చేసి కొని జీవనం సాగిస్తున్నారని, ఉచిత బస్‌తో సర్వీసులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేసులు బనాయించడంతో రోజంతా కష్టపడి డబ్బంతా చలానాలకు సరిపోతుందన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికుల పరిస్థితులను అర్థం చేసుకొని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోదమాంబ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఆడారి వెంకటసూరి అప్పారావు, వైస్ ప్రెసిడెంట్. రేగాని రాము, సెక్రెటరీ పొలిమేరి సూరిబాబు, ఆటో. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న డ్రైవర్లు

దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి: రావికమతం: మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన కళాకారులు, విశ్రాంత ఉపాధ్యాయులు బేతా నూకరాజు జన్మదిన వేడుకలను సోమవారం కొత్తకోట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ పారిశుధ్య కార్మికులకు, విఆర్ఏలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. నాయకులు పలువురు మాట్లాడుతూ, బేతా నూకరాజు మాస్టారు నిస్వార్థపరుడని, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుస్తులు ఇస్తున్న నూకరాజు మాస్టారు, నాయకులు

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

◆ సిఐటియు ఆధ్వర్యాన భవన నిర్మాణ కార్మికుల నిరసన

అచ్యుతాపురంలో మాట్లాడుతున్న సిఐటియు నేత రాము

ప్రజాశక్తి -అచ్యుతాపురం: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో అచ్యుతాపురం దోసూరు, తిమ్మరాజుపేట గ్రామాలలో భవన నిర్మాణ కార్మికుల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, కన్వీనర్ కె సోమునాయుడు మాట్లాడుతూభవన నిర్మాణ కార్మికులకు సంక్షేమబోర్డు పునరుద్ధరించాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఇఎస్ఐపి పెన్షన్ సదుపాయం, పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కారం, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈ నెల 15న విజయవాడలో తలపెట్టిన సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు రాజన్న అప్పలనాయుడు, రమేష్, రాజు, వసంత, చిట్టిబాబు, పైడిరాజు పాల్గొన్నారు.

కశింకోట : సంక్షేమ బోర్డును పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు జి అప్పలకొండ మాట్లాడుతూ 2019 వరకు సంక్షేమబోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ ఫలాలు అందేవన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి జి.అప్పల కొండ, అధ్యక్షులు బి.మహేష్, ఉపాధ్యక్షులు ఆర్.రాము సహాయ కార్యదర్శి పి.తాతారావు, కోశాధికారి డి.సత్యరావు, సలహాదారి కె.అప్పారావు, మల్లేష్ పాల్గొన్నారు.

కశింకోటలో భవన నిర్మాణ కార్మికుల నిరసన

సబ్బవరం : భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకరరావు కోరారు. మండల కేంద్రంలోని ఇరువాడ దరి సిఐటియు కార్యాలయంలో దుర్గామాంబ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమబోర్డును నిర్వీర్యం చేసి నిధులను దారిమళ్లించిందన్నారు. అధికారంలోకి వచ్చి 14నెలలైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఈనెల 15న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ కార్యదర్శి గొంతిన అప్పారావు(చంటి), అధ్యక్షులు పూడి అప్పలనాయుడు, కోశాధికారి జి.ముత్యాల నాయుడు, ఉపాధ్యక్షులు ఏలూరి శ్రీను, గోపి సత్యం.పాల్గొన్నారు

జాతీయ స్థాయి యోగా పోటీల్లో నరసింగరావు ప్రతిభ

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయస్థాయి యోగ పోటీల్లో మండలంలోని తుమ్మపాల శ్రీకృష్ణ యోగాసెంటర్ గురువు బుదిరెడ్డి నరసింగరావు ఉత్తమ ప్రతిభ కనబరిచి తృ స్థానం సాధించారు. నాగపూర్ సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్లో ఆగస్టు 28 నుంచి 31 వరకు వివిధ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో మాస్టర్స్ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ నుంచి నరసింగరావుకు మూడవ స్థానం దక్కింది. జాతీయస్థాయిలో యోగా పోటీల్లో నరసింగరావుకు మూడవ స్థానం రావడంపై గ్రామ నాయకులు కర్రి బాబి, నడిపల్లి గణేష్, కర్రి జిమ్మీ, మార్టూరు అజయ్, నడిపల్లి బోసు బాబు, బుదిరెడ్డి సూరిబాబు, గొంతిన శ్రీనివాసరావు, జి వి రావు, పన్నీరు చంటి తదితరులు అభినందనలు తెలిపారు.

ప్రశంసాపత్రాన్ని అందుకున్న యోగా టీచర్ నరసింగరావు